క్లుప్తంగా

తహసీల్దార్‌కు సత్కారం


బదిలీ అయిన తహసీల్దార్‌ను సత్కరిస్తున్న రెవెన్యూ అధికారులు

ఉండి: ఎన్నికల నిర్వహణ బదిలీల్లో భాగంగా ఉండికి వచ్చిన తహసీల్దార్ కె.శ్రీనివాస్ ఏలూరు జిల్లాకు బదిలీ కావడంతో మంగళవారం మండల రెవెన్యూ కార్యాలయంలో వీడ్కోలు సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ తహసీల్దార్ ఎస్వీఎస్ నాయుడు తదితరులు తహసీల్దార్ సేవలను కొనియాడారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో బదిలీపై వచ్చిన తనకు సహకరించిన అధికారులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాని అన్నారు. ఎన్నికల నిర్వహణ ఛాలెంజింగ్ తీసుకున్నామని దానికి అధికారులంతా సహకరించడంతో చాలా బాగా నిర్వహించామని అన్నారు.

పోక్సో చట్టాలపై అవగాహన


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్జేడి నాగమణి

వీరవాసరం: విద్యార్థులంతా చక్కటి విద్యాభ్యాసంతో అభివృద్ధి పథంలో నడవాలని ఆర్జేడి నాగమణి సూచించారు. స్థానిక మద్దాల రామకృష్ణమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పడాల ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన చైల్డ్ అబ్యూజ్మెంట్ అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. బ్యాడ్ టచ్, గుడ్ టచ్, పోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, ఎంపీపీ వీరవల్లి దుర్గాభవాని, కొటికలపూడి చినబాబు, సిరిగినీడి రాజ్యలక్ష్మి, ఆకుల మౌనిక, పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి నగదు ప్రోత్సాహం



టాపర్ శైలజకు నగదు బహుమతి అందిస్తున్న గోర్తి ఈశ్వర్ ట్రస్ట్ ప్రతినిధులు

ఉండి: పదో తరగతి పరీక్షల్లో ఉండి జెడ్పీ హైస్కూల్ టాపర్‌గా నిలిచిన ఆకేటి శైలజకు గోర్తి ఈశ్వర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఉషాబాల పవన్‌కుమార్ రూ.10 వేల ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. మంగళవారం జెడ్పీ హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి పెనుమాక భానుమూర్తి సాయాన్ని అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా 28 పాఠశాలల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు రూ.10 వేలు చొప్పున అందజేస్తున్నట్లు తెలిపారు. హెచ్ఎం యు.రామలక్ష్మి, కె.శ్యామలరావు, టీవీ రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి


సదస్సులో మాట్లాడుతున్న ప్రసన్నకుమార్

భీమవరం: మహిళలు, పిల్లలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని భీమవరం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అడపాల ప్రసన్నకుమార్ సూచించారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక బలుసుమూడి నెం.29 సచివాలయంలో ఏర్పాటుచేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. ఉచిత న్యాయ సలహాదారులు పి.అంబేడ్కర్, డి.రవికిరణ్, కె.జ్యోతి, పారా లీగల్ వాలంటీర్లు శ్రీ లక్ష్మి, కాశేశ్వరి, ఇన్‌చార్జి అడ్మిన్ బి.బోసు తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామికి అష్టదళ పద్మారాధన


ప్రత్యేక అలంకరణలో వెంకటేశ్వరస్వామి

భీమవరం: ఆషాఢమాసం మంగళవారం పురస్కరించుకుని జువ్వలపాలెం రోడ్డులోని పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామివారికి అష్ట దళ పద్మారాధన పూజలు చేశారు. స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేపట్టారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈఓ ఆర్ గంగాశ్రీదేవి, చైర్మన్ మంతెన రామ్‌కుమార్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ చదువులు సాగేదెలా..?

- ఇంకా అందని పాఠ్యపుస్తకాలు
- పాత పుస్తకాలతోనే బోధనలు
- ప్రైవేటు స్కూల్స్ వైపు తల్లిదండ్రుల చూపు


అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు విద్యా బోధన చేస్తున్న దృశ్యం

ఉండి: బాల్య దశలో విజ్ఞానం పెంపొందించడంతో పాటు ఆంగ్ల మాధ్యమంలో చిన్నారులు పట్టు సాధించేలా గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో కూడిన బొమ్మల పుస్తకాలు ఆయా కేంద్రాలకు అందజేసేది. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే మూడు నుంచి ఆరేళ్ళలోపు చిన్నారులకు ఆంగ్లం బోధించాలి బాల్యం నుంచి వారిని ఆంగ్ల విద్యలో మంచి పరిజ్ఞానం సాధించేలా చేయాలనే ఉద్దేశంతోనే నాలుగు పుస్తకాలతో కూడిన బడ్స్–1, బడ్స్–2 కిట్లు అందించింది. వీటితో అంగన్‌వాడీల్లో ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్ మాదిరిగా ఇంగ్లిషులో పాఠాలు బోధిస్తుంటే కేంద్రాలకు వచ్చే విద్యార్థుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. బోధనలకు సంబంధించి 2 నుంచి 4 ఏళ్లలోపు చిన్నారులకు ఇంగ్లిషు, గణితం, స్పోకెన్ ఇంగ్లిష్, యాక్టివిటీ, డ్రాయింగ్‌కు సంబంధించిన ఐదు పుస్తకాలతో కూడిన పీపీ–1 కిట్లు, నాలుగేళ్ల నుంచి ఐదేళ్ల వయసు కలిగిన చిన్నారులకు ఐదు పుస్తకాలతో కూడిన పీపీ–2కిట్లు అందించేవారు.

పాతపుస్తకాలతోనే బోధనలు

ఆకివీడు ఐటీసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని నాలుగు మండలాల్లో ఉండిలో 67, ఆకివీడులో 64, కాళ్లలో 63, పాలకోడేరులో 66 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో సుమారుగా 3500 మంది చిన్నారులు ఉన్నారు. అయితే వీరికి కొత్త ప్రభుత్వం ఏర్పడి సుమారు నెలన్నర రోజులు కావస్తున్నా అంగన్‌వాడీల వైపు దృష్టి సారించలేదు. నేటికీ అంగన్‌వాడీలకు పీపీ–1,పీపీ–2 పుస్తకాలు అందకపోవడంతో పాతపుస్తకాలతోనే అంగన్‌వాడీ వర్కర్లు బోధిస్తున్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా ఇంకా పుస్తకాలను రాష్ట్ర ప్రభుత్వం అందించలేదు. గత ప్రభుత్వం సకాలంలో పుస్తకాలు అందించడంతో పాటు వాటిలో చిన్నారులకు ఎంతో ఉపయోగపడే పాఠ్యాంశాలు ఉండటంతో తల్లిదండ్రులు విధిగా అంగన్‌వాడీ కేంద్రాలకు తమ చిన్నారులను పంపించే వారు.అయితే అంగన్‌వాడీల్లో ప్రమోట్ అయిన విద్యార్థులకు కొత్త పుస్తకాలను రాష్ట్ర ప్రభుత్వం అందించకపోవడంతో తమ బిడ్డలను ప్రైవేటు స్కూల్స్‌లో జాయిన్ చేసేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్ని సదుపాయాలతో పాటు పాఠ్య పుస్తకాలు అందించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో అంగన్‌వాడీలకు తమ బిడ్డలను పంపించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపించకపోవడం గమనార్హం

విద్యాభ్యాసానికి ఇబ్బంది లేదు

అంగన్‌వాడీల్లో చిన్నారుల విద్యాభ్యాసానికి ఇబ్బంది లేదు. ప్రస్తుతం మావద్ద ఉన్న పాఠ్యపుస్తకాలు విద్యాబోధనలకు సరిపోతున్నాయి. కొత్త పుస్తకాలు త్వరలోనే వస్తాయి. అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యాబోధనా విధానాన్ని ప్రతి రోజూ టైమ్ టేబుల్‌గా అన్ని కేంద్రాలకు పంపిస్తున్నాం. అంగన్‌వాడీ వర్కర్స్ పాఠాలు, ఆటలు వీటి చొప్పున బోధిస్తారు.

– వాణి విజయరత్నం, ఐటీసీఎస్ సీడీపీఓ, ఆకివీడు

ఇజ్రాయిల్ దాడిని ఖండించాలి


సదస్సులో మాట్లాడుతున్న గద్దన్న

భీమవరం: పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ సాగిస్తున్న దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలని వక్తలు పిలుపునిచ్చారు. మంగళవారం యూటీఎఫ్ స్థానిక కార్యాలయంలో బి.బలరాం అధ్యక్షతన పాలస్తీనా సంఘీభావ సదస్సు నిర్వహించారు. ముఖ్యవక్తగా పాల్గొన్న పాత్రికేయుడు కె.గద్దన్న మాట్లాడుతూ 2023 అక్టోబర్ నుంచి పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడి చేస్తోందని, ఆసుపత్రులు, శరణార్థ శిబిరాలు, ప్రజలు నివసిస్తున్న ప్రాంతాలపైనా దాడులు చేస్తున్నారని వివరించారు. అమెరికా తన గుత్తాధిపత్యాన్ని కాపాడుకోవడానికి, ఆయుధాలను అమ్ముకోవడానికి పరోక్షంగా ప్రపంచంపై పెత్తనాన్ని కొనసాగించడానికి చేస్తున్న ప్రయత్నంలో భాగమే ఈ యుద్ధమని చెప్పారు. భారతదేశంలో గత ప్రభుత్వాలు అమెరికా వైఖరిని, ఇజ్రాయిల్ దాడిని వ్యతిరేకించగా, నేటి ప్రభుత్వం కనీసం ఖండించకపోగా ఇజ్రాయిల్‌తో స్నేహ సంబంధాలు కొనసాగించడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. జమాతే ఇస్లామీ హింద్ నాయకులు అస్గరి, వక్ఫ్‌బోర్డు చైర్మన్ కరిముల్లా, బాజీ మాట్లాడుతూ ఇజ్రాయిల్ సాగిస్తున్న దాడి తన ఆత్మ రక్షణ కోసం, ఉగ్రవాదాన్ని అరికట్టడానికని చెప్పడం మోసపూరితమేనని తెలిపారు. ప్రజానాట్యమండలి నాయకులు చైతన్య ప్రసాద్ యుద్ధానికి వ్యతిరేకంగా రూపొందించిన పాటలను ఆలపించారు. సదస్సులో సీఐటీయూ నాయకులు జేఎన్వీ గోపాలన్, బి.వాసుదేవరావు, శ్రీనివాస్, రామలింగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల మనసు గెలుచుకున్నవాడే ఉత్తమ గురువు


డేవిడ్‌రాజు దంపతులను సత్కరిస్తున్న ఎంపీపీ శ్రీహరినారాయణ రాజు

ఉండి: విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది వారి మనసుల్లో దేవుడి తరువాతి స్థానం సంపాదించుకున్నవాడే ఉత్తమ గురువుగా నిలుస్తాడని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు అన్నారు. చిలుకూరు స్పెషల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పచ్చిపాల డేవిడ్‌రాజు పదవీ విరమణ సత్కార కార్యక్రమాన్ని సోమవారం రాత్రి మండల పరిషత్ మీటింగ్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. మహదేవపట్నం జెడ్పీ హెచ్ఎం,కాంప్లెక్స్ చైర్మన్ పీ దినకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థులు దశ,దిశను మార్చేది ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమేనని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం ముక్కు సత్యనారాయణ యుటీఫ్ రాష్ట్ర కోశాధికారి బీ గోపీమూర్తి,జిల్లా అధ్యక్షుడు విజయరామరాజు, ఉపాధ్యాయులు గాదిరాజు రంగరాజు,కమతం బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్కెస్ట్రా కళాకారుల అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక


అంజిబాబును సత్కరిస్తున్న దృశ్యం

భీమవరం: భీమవరం ఆర్కెస్ట్రా కళాకారుల అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బైపాస్ రోడ్డులోని తాపీపని వారాల సంఘ భవనంలో నిర్వహించిన అసోసియేషన్ సమావేశంలో అధ్యక్ష, కార్యదర్శులుగా గాతల చక్రవర్తి, పోతుల ఆనంద్ కుమార్, గౌరవాధ్యక్షుడిగా చెబోలు రామ్మోహన్‌రావు, గౌరవ సలహా సభ్యుడిగా దిగమర్తి సత్యనారాయణలను ఎన్నుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) మాట్లాడుతూ అసోసియేషన్ భవన నిర్మాణానికి నాలుగు సెంట్ల భూమిని సేకరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజిబాబును సత్కరించారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారత కోసమే మిషన్ శక్తి


స్థానికులకు అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ సూర్యకుమారి

కాళ్ల: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ శక్తి పథకం మహిళా సాధికారత కోసమేనని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సూర్య కుమారి తెలిపారు.

మిషన్ శక్తి పథకం 100 రోజుల స్పెషల్ అవగాహన కార్యక్రమం మంగళవారం బొండాడ గ్రామంలో నిర్వహించారు. ఐసీడీఎస్ ఆకివీడు ప్రాజెక్ట్, ఆధ్వర్యంలో కాళ్ల సెక్టార్, బొండాడ గ్రామం లో మిషన్ శక్తి వందరోజుల ఎవేర్నెస్ కార్యక్రమంలో మిషన్ స్కీం గురించి ఆమె అవగాహన కల్పించారు. కార్యక్రమం లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మిషన్ శక్తి పథకం మహిళల సాధికారత కోసమేనని పేర్కొన్నారు.

హెల్మెట్ వాడకంపై అవగాహన ర్యాలీ


హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

భీమవరం: హెల్మెట్ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ స్థానిక బీవీ రాజు కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు హెల్మెట్ ధరించి మోటారుసైకిల్స్ నడుపుతూ మంగళవారం కళాశాల వద్ద నుంచి బైపాస్ రోడ్డులోని బీవీ రాజు విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మంగం వేణు మాట్లాడుతూ ద్విచక్ర వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.గంగరాజు మాట్లాడుతూ ఆగస్టు 1 నుంచి హెల్మెట్ ధరించకుంటే రూ.వెయ్యి జరిమానా తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మోగల్లులో పేలిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

పాలకోడేరు: మోగల్లు గ్రామంలోని రక్షిత మంచినీటి ట్యాంక్ సమీపంలోని 100 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సోమవారం రాత్రి ఒక్కసారిగా పేలిపోయింది. పెద్ద శబ్దంతో మంటలు చెలరేగాయి. దాంతో స్థానికులు ఏం జరుగుతుంది తెలియక భయాందోళనలకు గురయ్యారు. కొద్దిసేపటికి విద్యుత్ అధికారులు వచ్చి విద్యుత్ సరఫరా నిలిపివేసి మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రత్యామ్నాయంగా మరో ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చి విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. ట్రాన్స్‌ఫార్మర్‌లో ఆయిల్ లీకేజీ వల్ల ఈ సంఘటన జరిగిందని ఏఈ ఆర్‌వీ అప్పారావు తెలిపారు. ఇలాంటి సంఘటనలు అరుదుగా జరుగుతాయన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం


ఆగర్రు ఎంపీయూపీ స్కూల్‌లో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: కిశోర బాలికలు మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్.మంగ కోరారు. పాలకొల్లు మండలం ఆగర్రు ఎంపీయూపీ స్కూల్‌లో మిషన్ శక్తి 100 కార్యక్రమంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలతో మిషన్ శక్తి 100 ఆకృతిలో అవగాహన కల్పించారు. పాఠశాల హెచ్ఎం జి గిరిబాబు, ఏఎన్ఎం ఎం మేరి, మహిళా పోలీస్ షేక్ మీరా హుస్సేనా పాల్గొన్నారు. అలీఆగే యాళ్లవానిగరువు అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులో సూపర్‌వైజర్ ఎస్ఎన్ మల్లేశ్వరి పాల్గొని మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ రాజకుమారి, అంగన్‌వాడీ టీచర్లు వి పద్మ, పి.స్వరూప పాల్గొన్నారు.

యలమంచిలిలో...

యలమంచిలి: సమాజంలో మహిళలపై ఉన్న వివక్షతను పారద్రోలి లింగ సమానత్వాన్ని తీసుకురావడమే బేటీ బచావో–బేటీ పఢావో, మహిళ శక్తి కార్యక్రమం ప్రధాన ధ్యేయమని ఐసీడీఎస్ సీడీపీఓ సీహెచ్ ఇందిర అన్నారు. మేడపాడు గ్రామంలో మంగళవారం ఆమె బేటీ బచావో–బేటీ పఢావో మహిళ శక్తి కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళా సాధికారిత, మహిళల భద్రత మహిళలను ప్రభావితం చేసే సమస్యలను వివరించారు.కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మహ్మద్ హసీనా పాల్గొన్నారు.

రైతులకు రాయితీపై విత్తనాలు


బాధితులకు నిత్యవసరాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు

పాలకోడేరు: ముంపునకు గురైన వరి పొలాల రైతులకు రాయితీపై విత్తనాలు పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణరాజు అన్నారు. మోగల్లు శివారు గుత్తులువారిపాలెంలో ముంపునకు గురైన యానాదుల కాలనీని మంగళవారం ఎమ్మెల్యే కనుమూరు రఘురామకృష్ణరాజు సందర్శించి 39 మంది బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు ప్రభుత్వం తరఫున అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోస్తని డ్రెయిన్ గట్లు బలహీనంగా ఉండడం వల్ల గండిపడి వరి పొలాలు,కాలనీలు ముంపు గురయ్యాయని అన్నారు. అందువల్ల రైతులకు రాయితీపై విత్తనాలు పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లిపూడి కృష్ణకుమారి, కలిదిండి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

స్కూటీ చోరీపై ఫిర్యాదు

భీమవరం: స్థానిక జువ్వలపాలెం రోడ్డులో భీమవరం ఆసుపత్రి వద్ద స్కూటర్ చోరీపై కేసు నమోదుచేసినట్టు టుటౌన్ ఎస్సై రమేష్ మంగళవారం తెలిపారు. భీమవరం మండలం చినఅమిరం గ్రామానికి చెందిన కలిశెట్టి తాతారావు స్కూటీ స్కూటర్ గత నెల 15న మాయమైందని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టామని ఎస్సై పేర్కొన్నారు.

వార్డుల్లో కార్యక్రమాలకు కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వరా?


సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్లు

నరసాపురం: ప్రభుత్వం మారితే కౌన్సిలర్ల విలువ తగ్గిపోతుందా? అని అధికార వైఎస్సార్‌సీపీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నరసాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ సభ్యురాలు మల్లాడి శేషవేణి మాట్లాడుతూ తన వార్డుల్లో గోదావరి వరద కారణంగా పొన్నపల్లి ప్రాంతాల్లో ప్రమాదకర పరిస్థితులు ఎదురయ్యాయని అన్నారు. అక్కడి కమిషనర్ వచ్చినప్పుడు తనకు కనీసం సమాచారం ఇవ్వలేదన్నారు. తన కు కూడా సమాచారం ఇవ్వకుండా వార్డులో పర్యటనకు వచ్చా రని కేసరి గంగరాజు ఆరోపించారు. పింఛన్ల పంపిణీలో కూడా తమన పిలవడలేదని 26వవార్డు వైఎస్సార్‌సీపీ సభ్యుడు జిల్లెళ దిలీప్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇకపై అలాంటివి జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చైర్‌పర్సన్ వెంకటరమణ కమిషనర్ వెంకటేశ్వరరావుకు సూచించారు. ప్రభుత్వం మారినంత మాత్రాన కౌన్సిలర్లకు ఇచ్చే గౌరవం తగ్గించకూడదని బొంతు రాజశేఖర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 26వ వార్డులో మున్సిపల్ స్థలంలో జనసేన జెండా దిమ్మ కడుతున్నారని, అనుమతి లేకుండా ఎలా కడతారని వార్డు కౌన్సిలర్ దిలీప్ ప్రశ్నించారు. దీనికి కమిషనర్ సమాధానం ఇస్తూ పనులు ఆపించామని చెప్పారు. ఇలాంటివి పట్టణంలో చాలా ఉన్నాయని, అన్నింటినీ తొలగించాలని టీడీపీ సభ్యులు సూచించారు.

వేండ్రలో వెలిగిన వీధి లైట్లు

సాక్షి స్పందన


వేండ్ర లో వీధిలైట్లు బాగు చేస్తున్న సిబ్బంది

పాలకోడేరు: అంధకారం లో వేండ్ర శీర్షికన సాక్షి లో వచ్చిన వార్త కు అధికారులు స్పందించారు. గ్రామం లో సుమారు 20 రోజుల నుంచి వీధి లైట్లు వెలగడం లేదని దాంతో పాముల బెడద ఎక్కువగా ఉందని, ప్రజలు భయపడుతున్నారని అధికారులు పట్టించుకోవడం లేదని సాక్షి దినపత్రిక లో వార్త రావడంతో పంచాయతీ, విద్యుత్ సిబ్బంది రంగం లోకి దిగి, మరమ్మతులు నిర్వహించారు. గ్రామం లోని అన్ని వీధుల్లోనూ లైట్లు వెలిగేలా చర్యలు తీసుకున్నారు.

హెల్మెట్ ధారణపై అవగాహన

పాలకొల్లు సెంట్రల్: ద్విచక్ర వాహనాలు నడిపే విద్యార్థులతో సహ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి అన్నారు. మంగళవారం స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 ఆధ్వర్యంలో హెల్మెట్ ధారణపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కాళ్ల: మండలంలోని జక్కరం విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మతుల నిమిత్తం బుధవారం ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(ఈ.ఈ) పీర్ అహ్మద్ ఖాన్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. జక్కరం, బొండాడ పేట, చినపుల్లేరు, వాండ్రం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆరుగురు కార్యదర్శులకు డీడీఓ బాధ్యతలు

ఆకివీడు: మండలంలోని పలు గ్రామ పంచాయతీలకు కార్యదర్శుల కొరత, డీడీఓల కొరత ఉండటంతో గ్రేడ్–5 కార్యదర్శులకు డీడీఓల బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని ఆరుగురు కార్యదర్శులకు డీడీఓ బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. మందపాడు, అజ్జమూరు, అప్పారావుపేట, రాజులపేట, చినమిల్లిపాడు, తరటావ కార్యదర్శులకు డీడీఓ బాధ్యతలప్పగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మండలంలో 16 గ్రామ పంచాయతీలు ఉండగా ఇప్పటి వరకూ ముగ్గురు డీడీఓలు ఉండగా వారిలో ఒకరు పదవీ విరమణ చేశారు. దీంతో ఆనంద భూషణం, శ్రీనివాసరాజులు డీడీఓలుగా కొనసాగుతున్నారు. గ్రేడ్–1 కార్యదర్శులుగా ఉన్న వీరికి పలు పంచాయతీల జమా ఖర్చులు చూస్తున్నారు. సీఎఫ్ఎంఎస్ కార్యకలాపాలు కూడా వీరే చూడాల్సి వస్తుంది.

చెత్త తొలగింపునకు చర్యలు

భీమవరం: పట్టణంలోని ప్రభుత్వ, ఖాళీ స్థలాల్లోని చెత్తను తొలగించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్ ఎం శ్యామల ఆదేశించారు. మంగళవారం మునిసిపల్ కార్యాలయంలో మునిసిపల్ పారిశుద్ధ్య సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆగస్టు 10వ తేదీలోగా చెత్తను తొలగించాలని, ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు చెత్త వేయకుండా నోటీసు ఇవ్వాలని ఆదేశించారు. చెత్తతొలగించిన ప్రాంతాల్లో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని శ్యామల చెప్పారు.

పాలస్తీనాపై దాడులను ఆపాలి


స్థానికంగా నిరసన వ్యక్తంచేస్తున్న సీపీఎం నాయకులు.

ఆకివీడు పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ఆపే విధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కృషి చేయాలని సీపీఎం డిమాండ్ చేసింది. స్థానిక ప్రధాన సెంటర్‌లో మంగళవారం నాయకులు నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి కె.తవిటినాయుడు మాట్లాడుతూ ఏడాది కాలంగా ఇజ్రాయిల్ చేస్తున్న దాడుల వల్ల ఎంతో మంది అమాయక ప్రజలు, పిల్లలు ప్రాణాలు కోల్పోయారన్నారు. కార్యక్రమంలో బి.రాంబాబు, సందక సూరిబాబు, అప్పలనాయుడు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ ఉద్యోగుల ధర్నా

భీమవరం: విద్యుత్ శాఖ ఎక్కౌంట్స్ సెక్షన్ ఉద్యోగులను ఇతర ప్రాంతాల్లోని సెక్షన్స్‌కు బదిలీ చేయడంపై ఎలక్ట్రికల్ ఎంప్లాయీస్ యూనియన్ (1104) ఆధ్వర్యంలో ఉద్యోగులు డివిజన్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహించిన ఈ ధర్నాలో నాయకులు మాట్లాడుతూ ఇఆర్డీలుగా పనిచేస్తున్న తమను ఇఆర్వో రీ డిప్లాయిమెంట్ పేరిట బదిలీ చేయడం వ్యతిరేకిస్తున్నామన్నారు. సీఎండీ విడుదలచేసిన ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పి.రామకృష్ణంరాజు, ఎ.కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.